# కలకంఠి



## రాచకొండ విశ్వనాథశాస్త్రి

అసహాయంగా జాలిగా కుంగిపోతాయి, అదృష్టం బావుండకపోతే ఉత్తరించుకు పోతాయి, ఇంపుగా పలుకుతాయి, శ్రావ్యంగా పాడతాయి, సొంపుగా కల్లలాడతాయి, పూలమాలల్తో కావిలించుకుపోతాయి, ముత్యాల హారాల్తో ముడివేసుకుపోతాయి, పచ్చటి పుస్తెల తాళ్ళతో బంధించుకు పోతాయి—

చిత్రమైన పన్లు చాలా చేస్తాయి మానవ కంఠాలు.

ఏ కంఠం ఎలా పిల్చినా పలుకుతాడు సూర్యనారాయణ. సూర్నారాయణా, సూరీ, ఒరే సూర్యం, నాయనా సూరిబాబూ—ఎలా పిల్చినా ఓయంటాడు. అతని పేర్లో పెద్ద విశేషం ఏం లేదు. మంచితనం అంతా మనిషిలో ఉంది. మనిషికి అందం ఉంది, ఆరోగ్యం, మంచి ఇరవై రెండేళ్ళ వయసుంది. ఉన్న లోటంతా ఏమిటంటే, పెద్ద చెప్పుకోదగ్గ చదువేం లేదు. ఆస్తి చూస్తే నాలుగెకరాల మెట్టా, ఎకరా పల్లంమాత్రం ఉంది. తండ్రి ఎప్పణ్నించో లేదు. తల్లి చూస్తే జబ్బుతో మంచంపట్టేసి ఉంది. కొంప చూస్తే కూలిపోతూ ఉంది. ఇంటినిండా ఐదుగురు అప్పచెల్లెళ్ళున్నారు మరి ఇంటి బాధ్యతంతా సూరిబాబుమీదే ఉంది.

కనీసం పెద్దక్కకైనా పెళ్ళి చేసేస్తే బరువులో కొంత బరువైనా తీరుతుందని అనుకుంటాడు సూరిబాబు. ఆ పెళ్ళి చెయ్యడమే ప్రస్తుతానికి అతని జీవితాశయం. తన పెళ్ళి తన భవిష్యత్తు? తన మాట? అతనికవేం అక్కర్లేదు. అతనికి చిన్న చిన్న సరదాలుకూడా ఏమీ లేవు ఎప్పుడైనా సినిమాకి వెళ్ళాలని మాత్రం అతనికి సరదా వేస్తూంటుంది.

సూరిబాబుకి చాలా సంగతులు తెలీవు. సినిమాకీ జీవితానికీ సంబంధం ఉంటొచ్చునని అతనికితెలీదు. సినిమా తన జీవితంలో ప్రవేశిస్తుందనికూడా అతనెన్నడూ ఊహించలేదు. రెండు మైళ్ళు బస్తీకి నడవడం, పట్టుపట్టి టిక్కట్టు తెచ్చుకోవడం, హాల్లో మూడుగంటలు అన్నీ మర్చిపోయి కూర్చోడం, ఇంటికొచ్చేక ఇద్దరక్కల చేత తిట్లు తినడం—సినిమా అంటే అంతే అర్థం అతనికి. కనీసం అందులో అయినా అతనికి సుఖం కుదర్లేదు. "ఇంట్లో ఇంతమందివీ చస్తూంటే నువ్వు పోశంగివెధవలా సినిమాలకి తిరుగుతావా?" అంటుంది పెద్దక్క. అందుచేత ఎప్పుడోగాని సినిమాకైనా వెళ్ళడు సూరిబాబు. సంబరంరోజున జ్వరం వచ్చినట్టుంది జీవితం—అతనికి.

ఇంతలో బిలాన్పూర్లో నలభయ్యేళ్ళ వయసుగల ఓ ఆడమనిషి అకస్మాత్తుగా చనిపోయింది. ఆమె పెనిమిటి మరో ఆడమనిషికోసం వెతుకుతూ బస్తీ వచ్చేడని సూరిబాబుకి తెలిసింది. తన పెద్దక్క ఓ పెళ్ళికూతురుందని అతనితో చెప్పడానికి సూరిబాబు బస్తీకి వెళ్ళేడు. ఆ రెండోపెళ్ళివాడితో అన్ని విషయాలూ మాట్లాడినమీదట అతను పెద్దక్కని చూడ్డానికి ఆ మర్నాడు వస్తానన్నాడు. అతనలా వాగ్దానం చెయ్యడంతో సూరిబాబుకి జ్వరం కొంత తగ్గినట్టనిపించి కొంత హుషారొచ్చింది. పెళ్ళికొడుకు పిల్లని చూడ్డానికి వస్తానన్నాడుకాబట్టి తను సినిమాకి వెళ్ళినా ఫరవాలేదనుకున్నాడు. ఆ మంచిలో ఈ చెడ్డ తుడుచుకుపోతుంది. కాబట్టి, ఫరవాలేదు.

సినీమాహాల్లో కూర్చొని సూరిబాబు చాలా ఆశ్చర్యపోయేడు.

అదేదో హిందీబొమ్మ. అందులో తమ పక్కింటి కమలే! అందులో హీరోయిను అచ్చు తమ పక్కింటి కమల్లాగే ఉంది. ఆ నవ్వినప్పుడు మరీ కమల్లా ఉంది. పాట పాడినప్పుడు ఇంకా మరీవుంది కమల్లాగ. అహాయ్! చాలా గమ్మత్తుగావుందే!

సూరిబాబుకి అందుగురించి ఏం చెయ్యాలో తోచలేదు. "ఏవండేవండీ! ఆ హీరోయిను మా కమల్లా ఉంది స్మండీ. మీరు చూళ్ళేదుకాని మా కమల అచ్చు అలాగే వుంటుంది!" అని హాల్లో ఎవరితోనైనా చెబ్దామా అన్నంత ఆత్రత కలిగిందతనికి. చుట్టూ అంతాకూడా ఎవరి సినిమా చూపుల్లో వాళ్ళున్నారు. సూరిబాబుకి ఏదో ఒకటి చెయ్యాలనిపించిందేకాని ఏం చెయ్యడానికీ తోచలేదు. అంతలో

కథలో క్లైమాక్స్‌కి ...వాబుగా హాల్లో అంతా చప్పట్లు కొ...రు. పడపడమని సూరిబాబుకూడా చ...ప్పట్లు కొట్టేసేడు, చాలా హాయిగా న...వ్వేసేడు. అతన్లో ఏదో ఆనందం ఏదో ...వేశం పుట్టి లేచి సుళ్లుతిరిగి చెలరేగేం... అతను చాలా హుషారుగా నవ్వుకు...న్నాడు.

“అక్కా, ఒసేపెద్ద...క్కా! ఇందాట్లా సినిమాలో హీరో...యిను! ఎవర్తో బెంగాలీదిట! అచ్చు మన కమల్లా వుందే! మన కమలే ...మల అదేలది!” అనే శుభవార్త ప్రకటించేడు సూరిబాబు ఆ రాత్రి ...యి టికి వెళ్ళి వెళ్ళగానే.

ఆ కబురుకి ఎలా ...ల్చున్న పెద్దక్క అలా నిలబడిపోయింది. చిన్నక్క ఎక్కడున్న దక్కడ స్తంభించిపోయింది. పెచ్చెల్లి నిశ్చేష్టురాలై పోయింది. పడుకోబోతున్న చిన్నెల్లి పడకమీంచి లేచిపోయింది. అన్నయ్య కమల్ని సినిమాకి తీసుకు వెళ్ళే...నుకుని తనని తీసుకువెళ్ళనందుకు ...ఃఖపడింది కడసారిది.

దొరికిపోయిన ...ంగలా వుండిపోయేడు సూరిబాబు. ఒక క్షణం ఒక యుగం. మరో క్షణం మరోయుగం...

“ఎప్పణ్నించిరా ...ది నీకు—‘మన కమల మన కమల!’—మన కమలయింది?” అని ...ంతసేపయేక ప్రశ్నించింది పెద్దక్క.

“కొరకంచులా ...హం అదీను! సినిమాస్టార్లా కనిపి...ాందేవిటి నీ కంటి కది?” అంది చిన్నక్క.

“అదెప్పణ్నించి?” అని అడిగింది పెద్దక్క.

“పెళ్ళవక మేం చస్తూంటే నీకు ప్రేమ కలాపాలాహా...?” అని విస్తుపోయింది చిన్నక్క.

ఏ కారణం చేతని గాని పెచ్చెల్లి కళ్ళంట నీరు పెట్టేసకుంది. “కమల్ది మంచికంఠం. అన్నయ్య వినాలని పాడుతూంది.” అంది పెచ్చెల్లి. “మీ అన్నయ్య అంత బావు...టాడు కదా! సినిమాలకి వెళ్ళిపోకూడదా!’ అంది కమల మొన్న నాతో!” అనే పిడుగు వంటి న్యూస్‌పీస్ వదిలింది ఆఖరిచెల్లి.

దాన్తో గొడవ మరీ పెద్దదయింది. ఇంట్లో ఉండే నిరాశా నిస్పృహ అంతా కూడా పెనుబొబ్బల్తో బైట కొచ్చింది. అయిదుగురక్క చెల్లెళ్ళూ గూడా చాలా బెదరిపోయేరు. సూరీ కమలా కలిసి తమని తన్ని తగిలేసినట్టుగానూ, ఆకల్తో మలమల మాడి పోతూ దిక్కూ దివాణం లేకుండా తమంతా చచ్చిపోతూన్నట్టుగానూ ఊహించేసుకొని వాళ్ళంతా వెక్కి వెక్కి ఏడ్చేరు. తమ సోదరుణ్ని “పాటలు పాడి వలలో వేసేసుకున్న” కమల్ని చంపేదాం అన్నంత కోపం వచ్చింది వాళ్ళకి. వాళ్ళారాత్రి మొదట కోపం కోపంగా ఏడ్చేరు. తరువాత జాలి జాలిగా ఏడ్చేరు.

“ఎందుకమ్మా అలా ఏడుస్తున్నారు?” అని నీరసమైన కంఠంతో అడిగింది వాళ్ళమ్మ.

“ప్రేమ ప్రేమ! మన పీకలమీదికి ప్రేమొచ్చి పడింది.” అంది పెద్దక్క.

పెద్దక్కకి తన వర్తమాన జీవితం అంతా ఆ గదిలా అసహ్యంగానూ తన భవిష్యత్తంతా తమ్ముడి ప్రేమలా గుడ్డిగానూ తోచింది. రేపొద్దున్న ఆ రెండో పెళ్ళివాడేకాదు ఏ పదో పెళ్ళివాడొచ్చినాసరే ఏ బైరాగివాడొచ్చినా సరే పెళ్ళాడేస్తాననే భయంకరమైన నిశ్చయానికి ఆమె ఆ రాత్రి వచ్చింది. ఆమె పళ్ళుకొరికింది. జుట్టు పీక్కుంది.

ప్రేమించడం చాలామంచిదంటారు. అది తనకిమాత్రం ఇంట్లో అంత ఏడుపెందుకు తెచ్చిపెట్టిందో సూరిబాబుకి అర్థం కాలేదు. ఆ ఏడుపులు విని అతను చాలా చిరాకు పడ్డాడు. కాని, చాపా తలగడా పట్టుకొని నడవలోకి పోయేక ఆ ఏడుపుల్ని అతను మర్చిపోయేడు. అతని మనసు సుఖాన్ని కోరింది. సంబరాల్లోని సుఖం జబ్బువాళ్ళకి దక్కదని అతను తెలుసుకోలేక పోయేడు. కమల్నే కోరిన అతని మనసు కమలతో పెళ్ళినే కోరింది. అతని చూపు గుడ్డిది కాదు. కాని ఆ చూపుతో అతను కమలని మాత్రంచూసి తన నెత్తిమీది బరువుని చూసుకోలేక పోయేడు. ఆ బరువు అవతలవాళ్ళకి కనిపించి తీరుతుందనే ఆలోచన అతని మెదళ్ళోకి రాలేదు. అజ్ఞానులు అతి సులభంగా ఆనందపరవశులై పోతారట. అజ్ఞానిననే విషయం తెలియని అజ్ఞాని సూరిబాబు.

అతను మొన్న మొన్నటి దాకా కమల బాగా పాడుతుందనే అనుకున్నాడుగాని ఆమెలోని అందం కనుక్కోలేక పోయేడు. కొన్ని దినాలయి మాత్రం ఆమె అతని కంటికి అందంగా కనిపించడం ప్రారంభించింది. ఓరోజున పగలు పది గంటలకి నూతిదగ్గర ఆమె నీళ్లు తోడుతూండగాచూసి “అహాయ్! ఇవాళ బావుందే కమలా!” అనుకున్నాడతను. ఆమె అతణ్ని చూసో చూడకో మెరుపులా వెలిగింది. ఆ తరువాత ఆమెలో ఇంకొన్ని బాగులేవేవో అతనికి కనిపించ సాగేయి. ముక్కు బావులేదు కాని నోరు బాగానేఉంది. ముక్కుకూడా అంత బాగులేకపోలేదు. కళ్లుకూడా ఫరవాలేదు. జుట్టు పొడావుగా ఉంది. మనిషి ఆ మధ్యకంటె కొంచెం వళ్ళు చేసినట్టుంది. అందుచేతనే కాబోలు చాయకి కొంచెం మెరుపొచ్చింది.

ఈమధ్య తనకి వినిపించేలా చిన్నగా సన్నగా పాడుతోంది కమల. కంఠం కంఠం ఆమె కంఠంలో ఉంది సొగసంతాను. ఆ కంఠంలో సరస్వతీ వీణ పలుకుతుంది. అవును కమలా నీపాట వినాలని ఉంది. కమలా నువ్వు నవ్వితే ఎంతో బావుంటావు. కమలా కమలా నీకంఠంలో వీణ పలుకుతుందిస్మా!

కమలకి ఇరవయ్యేళ్లొచ్చినా, కంఠంలో వీణలు కోయిల్లు కిన్నెర్లు ఏం పలికినా ఆమెకి అదృష్టం పలకలేదు.

ఆమెతల్లి పిచ్చిది. అందుచేత తండ్రి మరోపెళ్ళి చేసుకున్నాడు. ఆ రెండో సంబంధంవల్ల అతనికి అయిదుగురు పిల్లలున్నారు. కమలకి ఆ సవితల్లి పెళ్ళికావ్వదు. చదువుకుందాం అంటే ఎస్సెల్సీకి మించి చదవడానికి అవకాశం లేక పోయింది. కొన్నాళ్ళపాటు ఇంటి దగ్గరకూర్చున్నాక అవూళ్లోనే ఓ దుంపలబళ్లో ఆమె టీచరుగా చేరింది. ఆర్నెల్లపాటు పంచాయతీస్కూల్లో పంతులమ్మ పని చేసేసరికి కమలకి జీవితంలోని కష్టాలెన్నెన్నో తెలిసొచ్చేయి. ప్రెసిడెంటుగారింట్లో పెళ్ళి భోజనంలా కాకపోయినా కనీసం అరకప్పు కాఫీ పాలైనా జీవితంలో సౌఖ్యం దొరుకుతే బావుండు ననిపించిందామెకి. అభిమానంగల భర్తా, ఏదో ఆపాటి భోజనం, ఓ ఇద్దరు పిల్లలూ ఓ చిన్నకొంపా అవుంటేచాలు ననుకొందామె. ఆ బతుకోసం ఆమె విలవిల్లాడిపోయింది. అదైనా తనకి దొరకదేమోనని దిగుల్తో బెంగతో ఆమెకి ఒక్కోప్పుడు ముచ్చెమటలు పోసేసే. ఆమెకి వెక్కి వెక్కి ఏడవాలనుండేది ఆ విధంగా తను ఏడవనైనా ఏడవకపోతే పిచ్చెక్కిపోతానేమోనని ఆమె భయపడేది. తరచు ఆమె గొంతెత్తి పాడుకొంటూ ఉండేది. అలా పాడుకుంటే ఆమెకి కొంత సుఖంగా ఉన్నట్టుండేది. ఆ పాటలో ఆమె బెంగా బాధా కలసిపోయి గాల్లో తేలిపోయేది. ఆమె కంఠం చాలా చక్కగా ఉంటుంది. ఆమె ఎంతో చక్కగా పాడుతుంది. కాని, ఆమె ఎంత శ్రావ్యంగా ఎంత ఇంపుగా ఎంత కమ్మగా పాడినప్పటికీ ఆపాట ఎవరో అమానుకురాలు ఏ గుహలోంచో ఏ జైల్లోంచో ఏ కాలే ఇంట్లోంచో చేస్తే ఆర్తనాదంలా ఉంటుంది. విన్నవాళ్ళు కట్టుబడిపోయి నిలబడి పోతారు. రక్తంతో దీపం వెలిగించినట్లుగా ఆమె పాటలో అదొక విధమైన భయంకరమైన మాధుర్యం ఉంది.

బాధపడి నప్పుడల్లా పాటపాడుకుంటేకాని పక్కింటివైపు చూసింది కాదుకమల. చూసినప్పటికీకూడా సూరిబాబులో తన ఉజ్వల భవిష్యత్తు చూడలేకపోయిందామె. కాని ఆమె మనసు లతలా పాకి పాకి ఓరోజున సూరిబాబుని చుట్టుకొంది. ఎలా చుట్టుకొందో ఆమెకే తెలీదు, ఎందుకు చుట్టుకొందో అంతకంటె తెలీదుకాని, కుంగిపోయే ఆమె మనసు దాన్తో కొంతగా అయినా పైకిలేచింది. దీపం వెలిగినట్టుగా ఆమె ప్రకాశించి సూరిబాబుని తన కాంతిలో చూసుకు మురిసిపోయింది.

మరో వారంపోయాక ఓరోజు రాత్రి వెన్నెల్లో కొబ్బరిచెట్ల నీడలో చల్లగాలిలో కమలని దగ్గిరగా తీసుకున్నాడు సూరిబాబు.

"పెళ్ళిచేసుకున్నాక—" అంది కమల.

"ఎప్పుడు?" అని అడిగేడు సూరిబాబు.

"నువ్వు చెప్పాలి" అందికమల.

"మీనాన్న ఒప్పుకుంటాడా?"

"మీ అక్కలొప్పు కుంటారా?"

"అదే భయంగా ఉంది."

"అయిదెకరాలూ వాళ్ళకొదిలీ! మనం ఎక్కడో అక్కడ ఎలాగైనా ఉండొచ్చు." అంది కమల. వెన్నెల్లో ఆమె దగ్గర మంచి గంధపు వాసన వేసింది.

ఆరాత్రి ఇద్దరి మనసులుకూడా ఎంతో హాయిగా ఉన్నప్పటికీ తమ జీవితాల్లో ఎక్కడో ఏదో పెద్ద విడని చిక్కు, ఇద్దరి మధ్యా ఏదో పెద్ద అందని అగాధం ఉందేమో అన్నట్టుగా ఇద్దరూ బెంగ పెట్టుకున్నారు. వెన్నెలరాత్రి బాగానే ఉంది కాని దూరాన్న కొండవెనక కారుమబ్బులున్నాయేమోనని వాళ్ళు ఎందుకో గాని భయపడ్డారు. ఆరాత్రి వాళ్ళిద్దరూ నవ్వుకొంటూ నిద్రపోకుండా ఉండటానికి బదులు కళ్ళంట నీళ్ళు పెట్టుకు పెట్టుకు నిద్రపోయారు.

అంతలో, కొండ వెనక కారు మబ్బులు తర్లి పైకి వచ్చినట్టు, సూరిబాబుకి వరసగా ఏవేవో విషమ సమస్యలొచ్చి పడ్డాయి. అతని జబ్బు తల్లికి ఓ సన్యాసి సోదరుడున్నాడు. అతనోరోజున తన చెల్లెల్ని చూడ్డాని కొచ్చి మర్నాడు పక్షవాతంతో పడిపోయేడు. అతనికి 'నా' అన్నవాళ్ళు వేరెవరూలేరు. సన్యాసిగా దేశాలన్నీ తిరిగి తిరిగి ఆఖర్ని సూరిబాబింటికి వచ్చి ఆవిధంగా మంచం పట్టేసేడు. తనెందుకు పుట్టేడో తనెందుకు సన్యసించేడో తనకి ఎందుకు పక్షవాతం వచ్చిందో ఆ మానవుడికి ఏ సంగతీ కూడా తెలీదు. అతనావిధంగా తన పీకలమీది కెందుకొచ్చి పడ్డాడో సూరిబాబుకి తెలీదు.

ఇంతలో పెద్దక్కకి పెద్దషాక్ తగిలింది. బిలాస్‌పూర్ రెండోపెళ్ళివాడు చూడ్డానికి వస్తానన్న ప్రకారము వచ్చేడు, చూసేడు, పిల్లని నచ్చేడు. అంతా బావుంది, పెద్దక్కకి ఇదిగో పెళ్ళయి పోతుందంటే అయిపోతుందనుకున్నారు. పెద్దక్కకి పెద్ద సంతృప్తి కలక్కపోయినా ఆరాత్రి కొంత నిర్వూచీగా పడుకుంది. కాని అంతలో ఆ రెండో పెళ్ళివాడికి కట్నంతోపాటు పిల్లనిస్తామని ఎవరో ముందుకొచ్చేరు. అతను అయింతా ఓ వెర్రినవ్వు నవ్వి సంబంధం చేసేసుకున్నాడు. పీటలమీద కూర్చున్న పెళ్ళికొడుకు చచ్చిపోయి నట్టనిపించింది పెద్దక్కకి. ఆమె మనసు కుమిలి పోయింది. గుండె చెక్కలై పోయింది, మతి చెల్లాచెదరై పోయింది.

సూరిబాబుకి జీవితం చాలా గారాగా వుంది.

"ఏం చెయ్యడం కమలా?" అన్నాడు సూరిబాబు. భగవంతుణ్ణి

కూడా సవినయంగా ఎన్నోసార్లు అలానే అడిగేడతను.

తను ఏం చెయ్యడమో కమల నిశ్చయం చేసేసుకుంది. ఆ నిశ్చయానికి రావడం ఆమెకి చాలా కష్టం అనిపించింది. ఆమె అందు గురించి చాలా యాతన అనుభవించింది. కాని తను మరోలా చేస్తే సూరిబాబు జీవితం అంతా పాడవుతుందనే ఆమె అభిప్రాయపడింది. తన జీవితం కూడా పాడవొచ్చు. కాని అది వేరేసంగతి. నా జీవితం ఎలా అయినా ఫరవాలేదు. 'నావల్ల అతని జీవితం మాత్రం పాడవకూడదు." అని తన నిశ్చయాన్ని సమర్థించుకుంది కమల.

"కమలా, ఏం చెయ్యడం కమలా?" అని అడిగేడు సూరిబాబు.

కొబ్బరిచెట్లకింద ఆకుల చాటున వెన్నెల వెలుగునీడల్లో నిల్చున్న కమలకి కళ్లు చెమ్మగిల్లేయి. ఆమెకి ఆ సమయంలో సూరిబాబు యెడల విపరీతమైన జాలి కలిగింది.

"నీ అన్ని బాధలకీ తోడు నా బాధా నా బరువూ కూడా నీ నెత్తిని ఎందుకు పెట్టుకుంటావు సూర్యం? ఒద్దు ఒద్దు! నా బాధ నీ కొద్దు!" అని ఆమె వెక్కుతూ వెక్కుతూ చాలా స్పష్టంగా చెప్పింది.

సూరిబాబుకి కొబ్బరిచెట్లు కూలిపోయినట్టుగా, చంద్రుడు బద్దలైపోయి



నట్టుగా, రవ్వలన్నీ ాడా ఆరిపోయి నట్టుగా అనిపించిం .

"ఫరవాలేదు క ిలా! భయపడకు కమలా! నువ్వు ా కేం పెద్ద బాధ కాదు. ఇన్ని బ ి వు ల్లో నువ్వో బరువ్వి. నువ్వు నా ి బరువు కాదు కమలా! నువ్వు నా ులుగువి, నా వెన్నె లవి, నా సౌఖ్యాని ! నిన్ను నేను సుఖపెట్టగలను. మ ె భ య ప డ కు కమలా!" అంటూ ి మళ్ళీ కావిలించు కొని కళ్ళంట నీళ్లు పె ట్టు కు న్నా డు సూరిబాబు. వెళ్లిపో ం దినకరుణ్ని వెళ్లి పోవద్దు వద్దని కవ ాలు ప్రార్థించి నట్టుగా ఆమె నతను దీనాతి దీనంగా ప్రార్థించేడు. తన ునసుని అతనికి అర్పించగలిగీ తన ీవితం మాత్రం అర్పించ జాలకపో ందుకు కమల కూడా కళ్ళనీళ్ళు పె ్టకుంది. ఆమెకి తనాక్షణంలో చచ్చి ోతే బావుండు ననిపించింది.

కమలకి ఆక్షణం గడిచిపోయింది, ఆ రాత్రికూడా గ ిచిపోయింది. ఆ తరవాత ఆమె చ ి పో లేదు గా ని ఆ ఊర్నించి మాత్రం వెళ్ళిపోయింది. అదృష్టం ఏ రూప ం లో వస్తుందో చెప్పలేం అంటారు. ి ల కది రాఘవ రావు రూపంలో వ చ్చి ముత్యాల పల్లకి ఎక్కించింది.

దొరక్కుండా ఎన ్ళో దాగుడు మూతలాడిన భాగ్య దే త చి వ రి కి సె ల్యు లా యి డ్ ర ూపంలో వచ్చి వరించింది రాఘవర వుని. అతను ఆస్తులన్నీ అమ్ముకొ చిన్నప్పుడు చాలా బేవార్స్‌గా ిరిగేడు. మరి కొన్నాళ్లు నాటకాలాడి ్తూ తిరిగేడు. కొన్నాళ్లు ఓ కార్నివా నడిపించేడు. కొన్నాళ్లు టూరింగ్ ినిమా పట్టుకు ఊరూరూ తిరిగేడు. ి తరవాత మరి కొన్నాళ్ళకి ఫిల్మ్ ప్రొ డ్యూ స ర్ గా మారేడు. ఇప్పుడతనికి నలభై అయి దేళ్ళు దాటేయి. అ ి నికి పెళ్ళీ సంసారం ఏమీ లేదు. తె ర మీ ద రంగుల జీవితం చూపి ంచడంలో తెర

ెనక జీవితపు రంగంతా అతను చూసే ుడు. నలభై అయిదేళ్ళ జీవితంలో ఎన్నో అవతారాలెత్తి ఎంతో జీవితం ూడ్డంతో అతనికి మానవుల మంచి త న ం మీ ద నమ్మకం పూర్తిగా ో యింది. అతనికి డ బ్బొ చ్చిం ది, ేరొచ్చింది. కావలసిన సౌఖ్యాలన్నీ ఆ రెండింటితో అతనికి రానేవచ్చేయి. తనకి జీవితంలో మరింకేం కావాలో అతనికి తెలియడంలేదు. కాని, ఏదో అసంతృప్తి మాత్రం అతన్లో మిగిలి పో యింది. సందేషు రసగుల్లా తినితిని నాలిక్కి రు చి పో యి, అట్టూ అవ కాయల రుచి కావాలని తెలియని వాళ్ళా ఉన్నాడతను.

కమలని అతను ఓ పెళ్ళిలో ఆమె పాడుతూండగా చూ సే డు. అది ఎక్కడో ఏదో స్టేషన్లో దిగి ఏదో మూరు మూలకి పోవలసిన ఊరు. బంగారు కమలాలు అ క్క డ ఉండొచ్చునని అతను ఊహించలేదు. కాని, అతనికి సిటీ అంటే ఏమన్నా ... మార్పుకోసం ఆ పల్లెటూరికి కార్లో ఒక్కడూ బయ ల్దేరేడు. అక్కడ తన చిన్ననాటి స్నేహి తుడు తనకి చాలా మర్యాదలు చేసేడు. బంగ్లోతు ఇంటికి బాబుగారొచ్చి నట్టుగా ఆ స్నేహితుడు రాఘవరావు రాకకి చాలా హడావిడై పోయేడు. ఎప్పుడూలేన్ది రాఘవరావుకి చాలా మోహమాటం వేసింది. కారునిచూచి పల్లెటూరి ఎద్దులు బెదిరినట్టు పెళ్ళి వారంతా మొదట అతణ్ణిచూచి బెది రేరు. అ త నె వ రో తెలుసుకున్నాక తుమ్మెదవైపు కమలాలు చూచినట్టుగా అతణ్ని చూడ్డం ప్రారంభించేరు. రెండు రకాల చూపులూ కూడా రాఘవ రావుకి మొదట కొంతసేపు చిరాకు కలిగించేయి. కాని, వాళ్ళ ఆప్యాయత చూసి అతనికి నవ్వొచ్చింది. మాన వుల్లో ఇంకా అమాయకులూ వెర్రి వాళ్ళూ ఉన్నారుకదా అనిపించిందత నికి. అందుగురించి అ త ని కి చాలా నవ్వొచ్చింది. గొప్పతనానికి అతను

అలవాటు పడిపోయున్నాడు. దాన్ని వాళ్ళంతా కొత్తగా వింతగా ముచ్చ టగా చూడ్డంతో వాళ్ళయెడల అతనికి అభిమానం కలిగింది.

అంతలో అత నామెపాట విన్నాడు.

సాయంకాలం అయింది. దోసెడు పెళ్ళివారింట్లో పల్లెటూరి బాజాలు రావణాగోల పెట్టేస్తున్నాయి. ధూళి పట్టిన పిల్లలు ధూళిపట్టిన కొత్తకారు చుట్టూ తిరిగి కాకిగోల చేస్తున్నారు. మధ్యాహ్నపు పులివిస్తరాకులకోసం కుక్కలూ, పందులూ వీధిలో ఇంకా కొట్టుకొంటూనే వున్నాయి. రాఘవ రావుకి అంతా చూసి కొంతగా మొహం మొత్తింది. వీధివైపు నడవలో తనకోసం రిజర్వుచేసిన వాలుకుర్చీలో కూర్చున్నా డతను. పక్కనేవున్న బాజాలవాళ్ళు అతని మెప్పుకోసం మరీ గట్టిగా వాయించడం మొద లెట్టేరు.

అంతలో ఎవరో బాజా లాప మన్నారు. అవి అయిష్టంగా ఆగినా, ఆగేయి. బాజాల చప్పుడు ఆగ్గానే పిల్లలు తాము గోల చేస్తున్నామని తెలుసుకొని కొంత తగ్గేరు. లోపల ఆడవాళ్ళ కలకలం సద్దు మణిగింది. కంఠం సవరించుకొని, పెళ్లిపందిట్లో నిల్చొని, కమల పాడ్డం ప్రారంభిం చింది.

ఆ పాట వినీవినగానే ఏదో సంచ లనం, రాఘవరావులో ఏదో సంచలనం బయల్దేరింది. అనుకోనిచోట బంగారు గని కనిపెట్టినవాళ్ళా అతను అలజడి చెందిపోయేడు, ఆరాటపడిపోయేడు. "ఈ కంఠంలో లక్షలున్నాయ్ లక్ష లున్నాయ్!" అనిపించిం దతనికి. నడ వలో కూర్చున్నవాడు వెంటనే లేచి వాకిట్లో పెళ్ళిపందిట్లోకి నడిచేడు.

బతుకులోని బాధంతా కూర్చి పాటగా పాడుతూన్న కమలని అక్కడ ఆ సమయంలో గ్యాస్‌లైట్ వెలుగులో చూసేసరికి రాఘవరావుకి తన జీవితం లోని లోటేమిటో తెలిసొచ్చింది. ఓ

చక్కని అనుకూలమైన భార్య, ఓ ఇద్దరు పిల్లలు, కాటేజ్ వంటి ఓ చక్కని యిల్లు—ప్రశాంతంగా హాయిగా సంసారము! అంతే తనక్కావలసింది రాఘవరావు వెంటనే చిరునవ్వు నవ్వేడు. మాయపూలు చూసిచూసి నుగెత్తి పోయినవాడికి మల్లెపూలతోట కనిపించినట్లనిపించిం దతనికి.

తన చిన్ననాటి స్నేహితుణ్ణి పిల్చి, "ఎవరా పిల్ల ?" అని అడిగేడు రాఘవరావు.

"నా వేలువిడిచిన మేనగిడలే!" అన్నా డతను.

"పెళ్ళయిందా ?"

"సంబంధాలు వెతుకుతున్నాం."

జీవితంలో తనకి కావలసిన వస్తువు లింకా వున్నందుకూ, అవి తన అందుబాటులో ఉన్నందుకూ భగవంతుడికి నమస్కరించి నిట్టూర్చేడు రాఘవరావు.

ఆ తరువాత వర్షాలు కురిసేయి, వెన్నెల్లుపండేయి, మావిళ్ళుచిగిర్చేయి, వసంతాలు విరిసేయి, ఎండ లెన్నో కాసేయి, తిరిగి వర్షాలు కురిసేయి, కాలెండర్లు మారేయి పదేళ్ళు జరిగేయి.

పదేళ్ళనాడు ఒకరోజు సాయంకాలం సూరిబాబు ఇంటిపక్క ఇంటి ముందు ఓ కొత్తకారు ఆగింది. వీధిలో పిల్లలంతా కారుచుట్టూ మూగేరు. కార్లోంచి నెమ్మదిగా భారీగా పైకి దిగింది కమల. పెళ్ళయేక తిరిగి ఇదే రావడం అపూర్వ కామె. తన సవితి చెల్లెలికొడుకు భారసాల గురించి వచ్చింది. పదేళ్ళలో ఒక్కసారైనా పుట్టింటికి రాకపోడానికి ఏం కారణాలున్నాయో తెలీదు. కాని, సూరిబాబుకి కనిపించకుండా ఉండాలనేది ఆ కారణాల్లో ఒకటంటే అవే చాలా నొచ్చుకుంటుంది.

కమలకి జీవితంలో కావలసినవన్నీ వచ్చేయి. అభిమానంతో చూసుకొనే భర్తొచ్చేడు, కలకల్లాడుతూ ఇద్దరు పిల్లలొచ్చారు, తన కంఠానికి తనెన్నడూ ఊహించనంత డబ్బొచ్చింది. భర్త రాఘవరావుని ఆమె దైవసమానంగా చూసుకొంటుంది. ఆమె జీవితం వాడని కమలంలా కలకల్లాడుతూవుంది. కాని, ఆమెలో ఏదో కించ, ఏదో బాధ సూరిబాబు కారణంగా మిగిలిపోయింది. ఆ బాధే ఆమెకి ఒక విధమైన అందం ఇచ్చింది. ఆమెలో మంచి ట్రాజిక్ బ్యూటీ ఉందంటూరు కవులు. బాధేదో మిగిలిపోడంతో ఆమె కంఠంలో మాధుర్యంకూడా తరిగిపోకుండా మిగిలింది. అందువల్లనే ఆమె పాటల రేటు కూడా తరక్కుండా నిల్చింది.

కారుదిగి చుట్టూ ఓసారి చూసిన కమల కంటికి ఓ అస్థిపంజరంవంటి వ్యక్తెవరో ఆమెని వింతగా చూస్తూ ఎదురొచ్చేడు. అతణ్ని చూడగానే కమల గుండెలు వడివడిగా కొట్టుకున్నాయి. ఆ రూపంచూసి ఆమెకి విపరీతంగా భయంవేసింది.

"ఎవరు సూరిబాబా !"

"నేను కాదమ్మా" అడుగో అక్కడున్నాడు సూరిబాబు." అంటూ ఆ ఆసామీ పక్కింటి అరుగుమీద కూర్చున్నవాణ్ని చూపించేడు.

ఆ సాయంకాలం ఏడుగంటలకి కమలని చూడ్డానికి వచ్చేడు సూరిబాబు. అతని పరిస్థితిచూసి చాలా ఏడుపొచ్చింది కమలకి. కాని, అతని గురించి అంతకంటె ఏం చెయ్యాలో ఆమెకితోచలేదు. అతని కేదైనాఉద్యోగం ఇప్పిద్దామని లోగడ అనుకొంది. కాని, రాఘవరావుకి కెలా తెలిసిందో, కమలా సూరిబాబులవృత్తాంతం అతనికి సూచాయగా తెలిసినట్టు కమల కనిపెట్టింది. రాఘవరావు తన అనుమానాన్ని నవ్వుతో అణిచేసుకున్నాడే కాని పూర్తిగా చెరిపేసుకోలేదనికూడా ఆమె కనిపెట్టింది. సూరిబాబుకి ఉద్యోగం ఇప్పించి భర్తలో ఆ అనుమానం తిరిగి రేకెత్తించి తన సంసారం పాడు చేసుకోడంలో అర్థం కనిపించలేదు కమలకి. పోనీ, సూరి బాబుకి డబ్బుపంపిద్దాం అంటే వీలుచిక్కింది కాదు. వీలు చేసుకొని అతనికి డబ్బిచ్చినప్పటికీ సూరిబాబు పుచ్చుకుంటాడా? అతనికి చాలా పౌరుషం. పుచ్చుకోడు. ఒకవేళ, తప్పిజారి ఆ డబ్బు అతను పుచ్చుకున్నాడూ అంటే ఆవిషయం ఎలానూ దాగదు, ఎలానూ అందరికీ తెలుస్తుంది, భర్తదాకా ఎలానూ వెళ్తుంది. దాన్తో పండువంటి సంసారం ఎలానూ పాడవుతుంది.

అందుచేతనే ఏం చెయ్యడానికీ కాళ్ళూచేతులు ఆడక బాధపడుతూ ఉంటుంది. కాని, సూరిబాబు హాయిగా తాపీగా ఏబాధలూ ఇబ్బందులూ లేకుండా సుఖంగా ఉండాలన్చెప్పి భగవంతుణ్ని ఆమె ప్రతి రోజూ ప్రార్థిస్తూ ఉంటుంది. అతనలా ఉండనందుకు ఒక్కొక్కప్పుడు ఆమె చిరాకు పడుతుంది. అతనంత మంచిగా ఉండకుండా తెగింపుగా ఏదైనా చెడ్డ పనైనాచేసి బావుపడక పోయినందుకు అతనిమీద ఆమెకి కోపం వస్తూంటుంది. అంతలోనే ఆమెకి ఏడుపొస్తూంటుంది.

ఆ సాయంకాలం ఏడుగంటల చీకట్లో "సూరిబాబూ! బావున్నావా?" అని జాలిగా అడిగింది కమల.

తనకి వేసిన కుర్చీమీద కూర్చోకుండా కుర్చీమీద చెయ్యివేసి తల దించుకు నిల్చున్నాడు సూరిబాబు. పదేళ్ళ జీవితం అంతా అతణ్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. పదేళ్ళు పరిగెత్తి మరింక పడుకోవాల్సినవాడు నిల్చొచ్చి వలసొచ్చినట్టుగా నిల్చున్నాడతడు. అతనేదో చెప్పబోయేడు.

"అవును కమలా! నువ్వన్నది నిజవే కమలా! నేను సుఖపళ్ళేను, ఒకర్ని సుఖపెట్టలేను, చెడ్డగావున్నా బావు

వధుదు నేమో? కా కమలా, నేను చెడ్డగాడుండలేకపోర ను కమలా! ఔను కమలా, నన్ను చేసుకు టే నువ్వుకూడా నాలాగే సర్వనాశన అయిపోయుం దువు కమలా! కమల , వెలుగుండగా మేలుకొన్నావు. మ చి పనిచేశావు. నీలాటి అమాయకుర లి బతుకు నేను పాడుచెయ్యకుండా న్ను రక్షించేవు కమలా! అవును కమ , నువ్వుచేసింది రైటే కమలా! నువ్వు అనుకున్నట్టే అంత అయింది కూడా. నా పరిస్థితి ఎలా ఉందో, కమలా, నా పరిస్థితి ఎ ా ఉందో చూసేవుకదా! మరింక బాధ రన్నానా అంటే ఏం చెప్పేది కమలా? జీవితం నన్ను చాలా అన్యాయం చే ంది. కమలా! జబ్బు వాళ్ళ బతక్కి సంసారాలుండవు కమలా, వ్వు చెప్పింది నువ్వు చేసింది అంతా రైటే కమలా!" అని చెబ్దాం అనుకున్నా డు సూరిబాబు. ఆ మాటలు పలకడాని అతను తీవ్రమైన ప్రయత్నం చేసే ు. కాని అతని కంఠం విడవకుండా ప్ప జాలని బాధతో బిగుసుకుపో ంది. ఎంత కొట్టుకున్నా అతనికి మాట వచ్చింది కాదు. కమల కళ్ళల్లో చూసి ఏదో చెప్ప బోయి, తిరిగి తల దించుకు పోయేడతను.

♦ ♦ ♦

చిత్రంగా ఉంటా . ఆమ్ముడు పోతాయి. బాధకి రు మైపోతాయి. చిత్రంగా చాలా చిత్ర గా ఉంటాయి ఈ మానవకంఠాలు.

[ విశాఖ రచ తలని సంఘం వారు తమ సభ్యులం ర్నీ "ఓ పేద వాడూ ఒకధనికుడూ కేత్త్రీని కాంక్షించుట" అనే ఇతివృ త్తం తీసుకొని కథ రాయమన్నారు. ందు గురించి రాసిన కథ ఇది. ] ◻◻◻

